మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## ఈనెల 19న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు..

### వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీన వనపర్తి జిల్లాలో వివిధ శాఖల మంత్రుల పర్యటనలు ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే దరఖాస్తుదారులు గమనించాలని ఆమె తెలిపారు.

## అర్చకుడికి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అప్పన్న హస్తం...

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1.25 వేలు సిద్దాంతి రమేష్ అయ్యప్ప దేవాలయాలకు అందజేశారు. కరోనాలో తీవ్ర అస్వస్థత గురైనటువంటి అర్చకుడు రమేష్ సిద్దాంతి ఆరోగ్యం కొరకు ఖర్చు అయినటువంటి ఇబ్బందుల్లో ఉన్నటువంటి రమేష్ సిద్దాంతి కి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ద్వారా మంత్రి నిరంజన్ రెడ్డికి విన్న వించుకోగా రూ.1.25లక్షల చెక్కును అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ, నాగన్న, నాయకులు ఆవుల రమేష్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.



అర్చకుడు రమేష్ సిద్దాంతికి సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్న మంత్రి నిరంజన్

## మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

### అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

**మహబూబ్‌నగర్ బ్యూరో (గద్వాల),డిసెంబరు 17 ప్రభాతవార్త :** మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జోగులాంబ గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు మూడు నెలల వరకు 36 మందికి కుట్టు పనిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా కార్మిక శాఖ అధికారి మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో 36 మంది మహిళలకు కుట్టు మిషన్లను ఏర్పాటు చేయగా అదనపు కలెక్టర్ పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఏడిపి శివశంకర్, ట్రైనర్ కవిత తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న అదనపు కలెక్టర్

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన నాగయ్యగుప్తకు శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రూ.2లక్షల సియం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. భూత్‌పూర్‌లో ఎమ్మెల్యే ఆల నాగయ్యగుప్తకు మంజూరైన ఈ చెక్కును అందజేశారు.



నాగయ్యగుప్తకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## నాయకుడంటే సేవకుడు

### క్రిస్మస్ వేడుకల్లో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 17 ప్రభాతవార్త :** పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కెసిఆర్ సహకారంతో కుల మతాలకతీతంగా ప్రజా రంజకంగా పరిపాలన అందిస్తున్నామని ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నాయకుడంటే పాలకుడు కాదని, సేవకుడని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ కల్వరి మెన్నోనైట్ బ్రదరన్ చర్చి ఆధ్వర్యంలో ఎంబిసి గ్రౌండ్ మిషన్ కంపౌండ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. క్రిస్టియన్ మైనార్టీలకు అన్ని విధాలా అండగా ఉన్నందుకు, మహబూబ్‌నగర్‌ను అన్నిరంగాలలో ఎంతో అభివృద్ధి చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఏసుక్రీస్తు ఆశీర్వాదం అందించాలని కోరుతూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్టియన్ భవన్ సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గతంలో ఉన్న తమ అన్నిసమస్యలను పరిష్కరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఎలాంటి గొడవలు, విద్వేషాలు లేకుండా చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. భవిష్యత్తులోనూ మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, కౌన్సిలర్లు గోవిందు, రాజురాణి,జాజిమొగ్గ నర్సింహులు, ముఖ్యవక్త ప్రతాప్‌కుమార్, పాస్టర్ ఏసుపాదం, పిపి స్వదేశ్, టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

1. కేక్ కట్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్
2. క్రిస్టియన్ భవన్ నిర్మాణం బ్రోచర్ విడుదల చేస్తున్న మంత్రి

## నీటి విడుదల్లో సమస్యలు లేకుండా చూడాలి

### ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, (నారాయణపేట),డిసెంబరు 17 ప్రభాతవార్త :** ఈ రబీ సీజన్‌లో సంగంబండ రిజ ర్వాయర్ నుండి రైతులకు సాగునీరును సమయానుసారం విడుదల చేసి సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ మక్తల్ మండలంలో ఉన్న సంగంబండ రిజర్వాయర్‌ను సందర్శించారు. రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత, రబీ సీజన్‌లో సాగు నీరుకు ఉన్న అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సంగంబండ రిజర్వాయర్‌కు 10 గేట్‌లు ఉన్నాయని ఈ రిజర్వాయర్ ద్వారా రబీ పంటకు 16500ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతం 2.2 టిఎంసి నీటి నిల్వ ఉందని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ ఎడమ కాలువ నిర్మాణానికి సేకరించాల్సిన భూమిని త్వరగా సేకరించి కాలువ నిర్మాణానికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని త్వరలోనే అప్పగిస్తానని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌ఈ శివధర్మతేజ, అసిస్టెంట్ ఈఈ హమీద్, అబ్దుల్ వకీల్, మక్తల్ తహసిల్దార్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



సంగంబండ రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

## దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు..

### - ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

**కల్వకుర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు అన్నారు. చారకొండ మండలం జూపల్లి గ్రామంలో 29 లబ్ధిదారులకు దళితబంధు పథకం ద్వారా మంజూరైన పాడి పశువులను రైతులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దళితుల ఆర్థిక పరిపుష్టతకై ఎంతో కృషి చేస్తుందని, అందుకు దళిత సామాజికం మొత్తం టీఆర్‌ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. గత హయంలో దళితులను ఓట్ల కోసమే వాడుకున్నారు తప్ప దళితుల అభివృద్ధికి ఏ ప్రభుత్వం పాటు పడలేదన్నారు. సీఎం కేసీఆర్ దళితబాంధవుడని, దళితుల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేస్తున్న మహానీయుడని కొనియడారు.అనంతరం జూపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్యయాదవ్ ప్రథమ వర్థంతిని పురస్కరించుకొని గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి వెల్దండ, చారకొండ మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.



దళితబంధు పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ఈనెల 19వ తేదీన జిల్లాలో వివిధ శాఖల మంత్రుల పర్యటన..

### వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలో బహిరంగ సభ ఏర్పాట్లును వేగవంతం చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఈనెల 19వ తేదీన జిల్లాలో మంత్రుల పర్యటనల సందర్భంగా వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలో బహిరంగ సభ ఏర్పాట్లును వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శనివారం పెద్ద గూడెం గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలె తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల ప్రారంభోత్సవ పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జిల్లాలో ఆయా శాఖల మంత్రులచే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సూచించారు.వనపర్తిజిల్లా అన్నిరంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, విద్యారంగానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాల రావడం సంతోషకర విషయమన్నారు. కళాశాల పున:నిర్మిర్మాణ పనులను, బహిరంగ ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన పు ఎస్పీ షాకీర్ హుస్సేన్, ఆర్డీఓ పద్మావతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్, డీసీఓ మాధవాచారి, వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, సీఐఎస్ఐ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బహిరంగ సభ ఏర్పాట్లును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్, అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 30, ప్రభాతవార్త:** అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎంపీ పోతుగంటి రాములు అన్నా రు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పులిజాల గ్రామానికి చెందిన గోరయ్యకు రూ.2లక్షల ఎల్.ఓ.సీ, వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దశరథంకు మంజూరైన రూ.40వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ పోతుగంటి రాములు క్యాంప్ ఆఫీస్‌లో అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయ నిధి ఎంతో పారదర్శకంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ

## ప్రభుత్వం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రతి గర్భిణీకి అందజేస్తుంది

**మహబూబ్‌నగర్ బ్యూరో (గద్వాల),డిసెంబరు 17 ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీలలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి వారి పోషకాహార స్థాయిని మెరుగుపరచడానికి ప్రభుత్వం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రతి గర్భిణీకి అందజేస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరుక్రాంతి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశము హాలులో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమావేశం నిర్వహించి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ గురించి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. డెలివరీ ముందు, తర్వాత న్యూట్రిషన్ కిట్ అందజేస్తే వారి ఆరోగ్యం బలపడుతుందని అన్నారు. పీహెచ్‌సి పరిధిలో పంపిణీ చేయాల్సిన న్యూట్రిషన్ కిట్లను ఒక స్టోరేజ్ రూమ్ ఏర్పాటు చేసి ప్రణాళిక బద్దంగా పంపిణీ చేయాలన్నారు. ఎంతమంది గర్భిణీలు ఉన్నారు, ఏరోజు ఎంత మందికి అందజేస్తారు వివరాలు పొందుపరచాలన్నారు. కిట్టు కొరకు వచ్చే గర్భిణీలకు త్రాగునీరు,టాయిలెట్స్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. గర్భవతులు రక్తహీనత నుండి కాపాడుకునేలా వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆశా వర్కర్, ఎఎన్‌ఎంలు జాబితా ప్రకారం ఇంటింటికి వెళ్లి చెప్పాలన్నారు. ఏరోజు ఏ సెంటర్ నుండి ఎంత మందికి కిట్లు పంపిణీ చేస్తారో లిస్టు జిల్లా




అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

వైద్యాధికారికి పంపించాలని అన్నారు. గర్భిణీ స్త్రీల ఆధార్ కార్డుల ప్రకారంగా మండలాలలో, గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేసేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆశలు, ఎఎన్‌ఎంల ఆధ్వర్యంలో గర్భవతుల బరువు, హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలో 2032 మంది గర్భవతులు ఉన్నట్లు వారికి ప్రణాళిక తయారు చేసుకుని న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేయాలన్నారు. కిట్ల పంపిణీ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చూడాలని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ చేయాలన్నారు. కాన్పు కొరకు వచ్చే గర్భిణీ స్త్రీలను రిజిస్టర్‌లో వారి పేర్లు నమోదు చేయాలన్నారు. రోజుకు ఎన్ని కాన్పులు జరుగుతున్నాయి. ప్రతీది రిజిస్టర్ ద్వారా, డాటా ఎంట్రీ ద్వారా డిఎంహెచ్ఓ కార్యాలయానికి పంపాలన్నారు. ఇటీవల డెంగ్యూ కేసులు ఎక్కువ అవుతున్నాయని, పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్ పనులు చేపట్టి, డెంగ్యూ కేసులు పెరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. జనవరి 18 నుండి కంటి వెలుగు కార్యక్రమం ఉన్నందున ప్రతి పిహెచ్‌సిలలో, మండలాలలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్, డేటాఎంట్రీ అన్ని క్యాంపులోనే జరిగే విధంగా చూడాలని, కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో మాతా శిశు సంక్షేమ అధికారిణి ముసాయిదాబేగం, జిల్లా ఇంఛార్జి వైద్యాధికారి డా. శశికళ, ప్రోగ్రాం అధికారి డా. సిద్ధప్ప, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నవీన్ క్రాంతి, డా. మారుతినందన్, డా. ఇర్షాద్, మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమయంలో విద్యార్థులెవరిని బయటికి వెళ్లేందుకు అనుమతించకూడదు

### పాఠశాల విద్యాశాఖ, జిల్లా ఉన్నతాధికారుల అనుమతి లేకుండా : జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవిందర్ ఆదేశం


**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 17 ప్రభాతవార్త :** పాఠశాల సమయాలలో విద్యార్థులు పాఠశాలలను వదిలి వెళ్లేందుకు ఎట్టి పరిస్థితులలో అనుమతించకూడదని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవిందర్ జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు,స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, అన్ని యాజమాన్యాల హెడ్మాస్టర్లు,ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సరైన కారణం లేకుండా పాఠశాల సమయంలో విద్యార్థులను బయటకు వెళ్లేందుకు అనుమతించకూడదని ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ లేదా జిల్లా ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా పాఠశాల విద్యకు సంబంధం లేని ర్యాలీలు, వివిద రకాల పోటీలలో విద్యార్థులు పాల్గొనటం, విద్యార్థులందరు ఒకచోట గుమికూడడం వంటి వాటికి విద్యార్థులను అనుమతించకూడదని ఆదేశించారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పాఠశాల భవనాలను ఎట్టి పరిస్థితులలో ఇతర ప్రయోజనాల కోసం ఇవ్వకూడదని ఆదేశించారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పాఠశాల భవనాలను ఎట్టి పరిస్థితుల్లో ఇతర ప్రయోజనాల కోసం ఇవ్వకూడదని ఆదేశించారు. ఎవరైనా హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్‌లు పై ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే సదరు విషయాన్ని తీవ్రంగా పరిగణించి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నంబర్ ప్లేట్‌లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్..

### డీఎస్పీ కె. సత్యనారాయణ

**మహబూబ్‌నగర్‌బ్యూరో (నారాయణపేట),డిసెంబరు 17 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లో సాయంత్రం 5 గం.ల నుండి 7 గం.ల వరకు నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ఆర్సి, లైసెన్స్, పెండింగ్ చలాన్స్,డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పదకొండు పోలీస్ స్టేషన్లలో నంబర్ ప్లేట్లు లేని మొత్తం 86 వాహనాలను పట్టుకుని జరిమానా విధించి కొన్ని వాహనాలకు దగ్గర ఉండి నంబర్ ప్లేట్లు వేయించడం జరిగింది. మిగతా వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి తొందరగా నంబర్ ప్లేట్లు వేయించుకోవాలని మళ్లీ నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు దొరికితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ కె. సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో నంబర్ ప్లేట్‌లేని వాహనాలు నడిపి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనాలకు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. చాలామంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని అలాంటి వాహనాలను ఎవరు ఉపయోగించరాదని, చాలామంది వ్యక్తులు పోలీసు వారు చలాన్స్ వేస్తున్నారని నంబర్ ప్లేట్లకు మాస్కులు లేదా బట్టతో కట్టడం, నంబర్ ప్లేట్లను వంచడం, నంబర్ ప్లేట్లపై అనవసర రాతలు రాయరాదని, నంబర్లు కనిపించకుండా చేస్తున్నారని ఇలాంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరు ప్రభుత్వం సూచించిన విధంగా వాహనాలకు నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహనాల డాక్యుమెంట్లు, ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని, సురక్షితంగా తమ గమ్యస్థాలనాలు చేరుకోవాలని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

## మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతోనే మండల అభివృద్ధి..

**మండల బీఆర్ఎస్ నాయకులు..**

**శ్రీరంగాపూర్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో సంక్షేమ అభివృద్ధి రెండు కూడా సమానమని సమా దృష్టితో నియోజకవర్గానికి నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి పలాలు అందే విధంగా కృషి చేస్తూ రైతుల రాకపోకలకు అంతరాయం ఉండకూడదని మండలంలోని శ్రీరంగ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి శేరుపల్లి మీదుగా జానంపేట చెరువు కు వెళ్లే అలుగు పై బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ.19లక్షలు, కంబళాపూరం నుండి తాటిపాముల వెళ్లే రోడ్డుకు కల్వర్టులు, బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ.79లక్షలు, తాటిపాముల నుండి తాటిపాముల తాండాకు వెళ్లే దారిలో కల్వర్టులకు రూ.41లక్షలు మొత్తం ఒక రూ.1కోటి39లక్షలు మంజూరు చేసి రైతులు ప్రజలందరికి రవాణి సౌకర్యం కల్పించిన సందర్భంగా మండల రైతుల, ప్రజల తరుపున ఎంపీపీ గాయిత్రి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గౌడ్ నాయక్, సింగిల్‌విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు, మండల అధ్యక్షులు ఆర్.వెంకటస్వామి, మండల తెరాస నాయకులు తదితరులు మంత్రి నిరంజన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంసెట్ శిక్షణ తరగతులపై విద్యార్థులకు అవగాహన..



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.అరుణ్ కుమార్

**శ్రీరంగాపురం,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ విద్యార్థులకు ఎంసెట్-2023 ఉచిత కోచింగ్ పై శనివారం కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.అరుణ్ కుమార్ తెలిపారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో కళాశాలలో సైన్స్ విద్యార్థులందరికి ఉచితంగా కళాశాల సైన్స్ అధ్యాపకుల చేత ఎంసెట్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 2023 ఫిబ్రవరి నెలలో జిల్లా వ్యాప్తంగా ఎంసెట్ సంబందించిన స్క్రీన్ పరీక్ష ఉంటుందని ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంటర్ వార్షిక పరీక్షల అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్‌ను నిష్ణాతులైన అధ్యాపకుల చేత శిక్షణ ఇవ్వబడుతుందని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే ఈ ఉచిత కోచింగ్ అవకాశాన్ని కల్పించిందని, కావున విద్యార్థులందరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సైన్స్ విద్యార్థులందరు, సైన్స్ అధ్యాపకులు శ్రీనివాస్, వెంకటకృష్ణ, శ్రీధర్, సదయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ..



అధ్యాపకులు వెంకటకృష్ణ వితరణ చేసిన స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

**శ్రీరంగాపురం,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల శ్రీరంగాపురం మొదటి, రెండవ సంవత్సరం చదువుకున్న సైన్స్ విద్యార్థులందరికి కళాశాలకు చెందిన భౌతికశాస్త్ర అధ్యాపకులు వెంకటకృష్ణ తన సొంత ఖర్చులతో ఇంటర్ వార్షిక పరీక్షలకు సంబందించిన భౌతికశాస్త్రం, గణితం స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేశారు. వీటిని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ప్రిన్సిపల్ బి.అరుణ్ కుమార్ సూచించారు. కళాశాల అధ్యాపకులు కురుమూర్తి, శ్రీనివాసులు,గోపాల్,ఆశాజ్యోతి, శ్రీదేవి, కృష్ణవేణి,యుడిసి సైదున్నీ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రలో పదునెట్టాంబడి సామూహిక పడిపూజ

**దేవరకద్ర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం శ్రీ పందళ బాలుని పదునెట్టాంబడి సామూహిక పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక గురుస్వామి కొవ్వూరు కరణంరాజుస్వామి తెలిపారు. ఆ రోజు ఉదయం 10లకు స్థానిక యంఆర్ఓ కార్యాలయం వద్ద ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మధ్యాహ్నం 1లకు భిక్ష(అన్నసంతర్పణ) కార్యక్రమాన్ని నిర్వమిస్తున్నామన్నారు. సాంప్రదాయరీతిలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కావున ఈ కార్యక్రమానికి అయ్యప్పభక్తులతో పాటు భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కరణంరాజు స్వామి కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**తపోవన్ పాఠశాలలో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం**



విద్యార్థులతో ఉపాధ్యాయులు

**దేవరకద్ర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ ప్రవైటు ఉన్నత పాఠశాలలో శనివారం విధ్యార్థుల స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల వేశాధారణలో విద్యార్థులు చేసిన బోధనలు చూసరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ప్రిన్స్‌పాల్‌గా పావని,యంఈఓగా హారిక,డిఈఓగా అనిల్,కలెక్టర్‌గా స్ఫూర్తి,వైస్ ప్రిన్స్‌పాల్‌గా నందిని,కరస్పాండెంట్‌గా స్పందన,అటెండర్‌గా రాహుల్ వ్యవహరించారు. అలాగే దాదాపు 50 మంది విధ్యార్థులు ఉపాధ్యాయులగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్స్‌పాల్ నిరంజన్‌రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంజనేయస్వామికి ఘనంగా అభిషేకం



చిన్నరాజమూర్‌లో అలంకరణలో స్వామివారు

**దేవరకద్ర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం విశేషదినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక అభిషేకం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. సాంప్రదాయరీతిలో ఈ పూజలను పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిర భక్తులు ఉపవాసదీక్షలతో వచ్చి స్వామి వారికి దాసంగాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. తీపివంటకాలతో స్వామి వారికి నైవాధ్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్,ఫౌండర్ ట్రస్టీ గోపాలచారి,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు 17 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 28 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2359 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2039 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## తిర్మలాపూర్‌లో జిల్లెలను పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల, డిసెంబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నేత జిల్లెల వెంకట్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి బాగులేదని పార్టీనేతల సమాచారం మేరకు శనివారం అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా. వంశీకృష్ణలు పరామర్శించారు. అనుకోకుండా బ్యాక్‌బోన్ పట్టేసి నడువలేని స్థితిలో ఉందని వివరించారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో విశ్రాంతి తీసుకోవాలని రోగం నయం కావడానికి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. త్వరలో మెరుగుపడుతుందని అధైర్యపడకండని మరల వచ్చి వైద్యం అందిస్తానని భరోసా కల్పించారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీనేత మాజీ ఎమ్మెల్యే చల్లాకు బీచుపల్లిలో ఘనస్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు

**బీచుపల్లి, అలంపూర్ జోగులాంబ ఆలయాలలో పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి**



బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసిన టీఆర్ఎస్ పార్టీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి



బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసిన టీఆర్ఎస్ పార్టీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి

**ఇటిక్యాల,డిసెంబరు 17 ప్రభాతవార్త :** భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనవడు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి ఈనెల 9వ తేదీన భారత్ రాష్ట్రసమితి పార్టీలో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో చేరి హైదరాబాద్ నుండి మొదటిసారి అలంపూర్ పర్యటనకు రావడంతో శనివారం సాయంత్రం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రం దగ్గర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. జాతీయ రహదారి నుండి బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆంజనేయస్వామి ఆలయం వరకు ఓపెన్ టాప్ కారుపై కార్యకర్తల మధ్య అభివాదం చేస్తూ ఆలయ ప్రధాన గేటు వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో ఆయనను సత్కరించారు. తిరిగి బీచుపల్లి నుండి భారీ కాన్వాయ్‌తో జాతీయ రహదారి మీదుగా అలంపూర్ జోగులాంబ ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జోగులాంబ ఆలయంలో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి జోగులాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అక్కడి నుండి అలంపూర్‌కు బయలుదేరుతుండగా ఎర్రవల్లి చౌరస్తాలో ప్రజలకు, కార్యకర్తలకు ఓపెన్ టాప్ కారుపై నిల్చుని అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కొన్ని సంవత్సరాల తర్వాత అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో అదేవిధంగా మొదటిసారి అలంపూర్ పర్యటన ఉండడంతో మొదటి నుండి మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మొదటిసారి అలంపూర్ పర్యటనకు మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి రావడంతో బీచుపల్లి పుణ్యక్షేత్రం దగ్గర కార్యకర్తల సందడి నెలకొంది. కొంతమంది కార్యకర్తలు డిజె సౌండ్ ఏర్పాటు చేయడంతో కార్యకర్తలు గులాబీ జెండాలు పట్టుకుని నృత్యాలు చేశారు. బీచుపల్లి పుణ్యక్షేత్రంలో పూజలు అనంతరం భారీ కార్ల ర్యాలీతో అలంపూర్ అమ్మవారి ఆలయానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో చల్లా వెంట ఉండే ప్రధాన నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, రంగారెడ్డి, ఆంజనేయులుగౌడ్, మానవపాడు ఎంపిపి కోట్ల అశోక్‌రెడ్డి, జోగులాంబ ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వడ్డేపల్లి మున్సిపల్ ఛైర్మన్ కరుణాసూరి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, పోతుల మధుసూదన్‌రెడ్డి, అలంపూర్ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆర్. కిశోర్, ఇటిక్యాల మండల నాయకులు నారాయణనాయుడు, సత్యనారాయణరెడ్డి, రవిప్రకాష్, సోమిరెడ్డి, బుచ్చిరెడ్డి, సల్వారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఎఎల్ సుందరరాజు, రాముడు, శ్యామ్‌రావు, శేఖర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, వర్టికల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట),డిసెంబరు 17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలోని కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, ఇతర వర్టికల్ సిబ్బందికి ఎస్‌హెచ్‌ఓ సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ కేసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్, విచారణ( ట్రయల్)లోని సమయంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్ సమర్థవంతంగా ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్, సమన్స్ డ్యూటీ ఆఫీసర్, వారంట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టులోని వివిధ అధికారులను సమన్వయపరుస్తూ సాక్షులు, నిందితులు కోర్టులో హాజరై విధులు నిర్వర్తించి తద్వారా కేసుల విచారణ త్వరితగతిన విజయవంతంగా పూర్తయ్యేందుకు దోహదపడలని కోర్టు డ్యూటీ ఆఫీసర్ సమర్థవంతంగా వ్యవహరించడం వలన నిందితులకు సరైన రీతిలో శిక్షలు పడటానికి దోహదపడిన వారై సకాలంలో బాధితులకు న్యాయం జరిగేందుకు ఆస్కారం కల్పించిన వారు అవుతారని అలాగే పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం, గౌరవం పెరగడానికి తమ వంతు పాత్ర విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఇన్వెస్టిగేషన్ సమయంలో ఎఫ్ఐఆర్ కాపీని ఏమాత్రం ఆలస్యం చేయకుండా కోర్టులో సమర్పించి తదుపరి కోర్టుకు ఎఫ్ఐఆర్ కాపీ సబ్మిట్ అయింది లేనిది ప్రతిరోజు చెక్ చేసుకుంటూ ఉండాలని, కేసు పురోగతి నివేదికలను పార్ట్ 2 స్టేట్‌మెంట్‌ని, సీజ్ చేసిన వస్తువులను ఎప్పటికప్పుడు కోర్టులో సమర్పించాలని సూచించారు. చార్జిషీట్లు, రిమాండ్ నివేదికలను కోర్టులో సమర్పించాలని , విచారణ సమయంలో చార్జిషీట్ ఫైల్ చేసిన తర్వాత ఫైల్ వెరిఫై చేసే కోర్టు సిబ్బందికి సహకరించి సిసి నంబర్లు పొందాలని తెలిపారు. కోర్టువారు ఆరీ చేసే నాన్‌బెయిలబుల్ వారంట్లను కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలని,ప్రతిరోజు కోర్టు నుండి తీసుకునే సమన్లు ప్రాసెస్ రిజిస్టర్‌లో నమోదు చేసి సమన్ల ఆఫీసర్లకు అందజేయాలని తెలిపారు. ప్రతి శనివారం పోలీస్ స్టేషన్‌లో గల ఎస్‌హెచ్‌ఓ, ఎల్‌ఓలు, సిబ్బందితో వారంలో కోర్టులో జరిగిన కేసులలో పడిన శిక్షణ, వీగిపోయిన కేసులో లోపాలను చర్చించాలని తెలిపారు.

## పోచమ్మ దేవాలయ నిర్మాణానికి ఐక్యత ఛైర్మన్ రూ.50వేల విరాళం



**వెల్దండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.50వేలను ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ ద్వారా ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ ఫౌండేషన్‌ఛైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నియోజకవర్గంలో ఆలయాల నిర్మాణానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతులనాయక్, గ్రామస్తులు జయంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, యాదగిరి, ఫౌండేషన్ సభ్యులు శ్రీనునాయక్, లక్ష్మణ్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**కోయిల్‌కొండ,డిసెంబరు 17 ప్రభాతవార్త :** మండలంలోని ఆచార్యపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు గ్రామ సర్పంచ్ టి.రాము ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ టి.రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీజ, గ్రామ ఉపసర్పంచ్ వెంకన్న, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మివెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సంపత్‌కుమార్, పటేల్ ప్రభాకర్‌రెడ్డి



ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డా. ఎస్ఎ సంతప్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

**మల్దకల్,డిసెంబరు 17 ప్రభాతవార్త :** మల్దకల్ జాతర సందర్భంగా స్వయం భూలక్ష్మి వెంకటేశ్వరస్వామి వారిని శనివారం ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డా. ఎస్ఎ సంపత్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు దర్శించుకుని నడిగడ్డ ప్రజలు ఆయురారోగ్యాలతో,పాడి పంటలతో, సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు వారిని ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించారు. వీరివెంట రాష్ట్ర ఓబిసి కార్యదర్శి మాస్టర్ షేక్షావలి ఆచారి, వడ్డేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, అయిజ కౌన్సిలర్ గిత్తల దేవరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, అలంపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి సర్పంచ్ జోగులరవి, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగరాజు, ఉండవెల్లి మండల అధ్యక్షుడు గోపాల్,సర్పంచ్ శేషన్‌గౌడ్, సేరేపల్లి సర్పంచ్ నాయుడు, చిన్న ఆముదాలపాడు సర్పంచ్ నగేష్, మార మునగాల నర్సింగౌడ్, ఉండవల్లి మండల అధ్యక్షుడు గోపాల్, రామచారి, రాజనందం, అయిజ మండల అధ్యక్షుడు జయన్న, మద్దిలేటి, అలంపూర్ మండల అధ్యక్షుడు రాము కొంకల్, యోగిరెడ్డి, రుక్మాంత్‌రెడ్డి, జయరామిరెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధకాల వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్లు పంపిణీ ..



బోధకాల వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి,డిసెంబరు 17 ప్రభాతవార్త :** మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనపర్తి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. రవిశంకర్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బోధకాల వ్యాధితో బాధపడుతున్న వారికి వ్యాధి సోకిన అవయవాలను శుభ్రం చేసుకోవడానికి టబ్బులు, మగ్గులు, టవ్వాల్స్, సబ్బులు, ఆయిట్మెంట్స్, మందులు మండల పరిధిలోని నలుగురు వ్యాధిగ్రస్తులకు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ బోధ వ్యాధి దోమలు కుట్టడం ద్వారా సోకుతుందని, ఊకరేరియా బ్రాంకాఫ్టీ పారసైట్ అనే సూక్ష్మజీవి ద్వారా దోమల ద్వారా మన శరీరంలో ప్రవేశించి రక్తనాళాల్లో కలిసి వాటి సంతతిని అభివృద్ధి చేసుకోవడంతో మన అవయవాల్లో జరిగే రక్త ప్రసరణలో అడ్డుపడి ఇబ్బంది కలిగించడం వల్ల ఏనుగుకాళ్ల వలె ఉబ్బి మనం నిత్యం చేసుకునే పనులకు ఆటంకంగా మారుతుందని, రెగ్యులర్‌గా అవయవాలను ప్రతిరోజు శుభ్రంగా కడుక్కొని మంచి కాటన్ టవాల్‌తో తుడిచి ఆయిట్మెంట్ పెట్టి మందులు వాడడం వల్ల నయం చేయవచ్చని చెప్పడం జరిగింది. వ్యాధితో బాధపడే వారికి ప్రభుత్వం నుంచి నిరంతరం పెన్షన్ వస్తుందని చెప్పారు. వ్యాధిగ్రస్తులు మీ పరిసరాల్లో ఉంటే ఎఎన్ఎంలకు గాని ఆశాలకు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డా. మమత, జిల్లా ఇంఛార్జి ఎఎంఓ, శ్రీనివాస్, స్థానిక విస్తరణ అధికారి రవిందర్‌గౌడ్, హెల్త్ అసిస్టెంట్ గంధంరాజు, సురేష్‌గౌడ్, శ్రీనివాస్, మోహన్ ల్యాబ్ టెక్నిషియన్, విజయ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్యానెల్ తనిఖీలు..



మాట్లాడుతున్న ఇంఛార్జి జె.శ్రీనివాస్‌రెడ్డి



వెల్టూరు హైస్కూల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ప్యానెల్ తనిఖీ బృందం



పెనిమిళ్ల హైస్కూల్‌లో ప్రార్థనలో పాల్గొన్న ప్యానెల్ తనిఖీ బృందం

**ఉప్పునుంతల,డిసెంబరు 17 ప్రభా తవార్త :** మండలంలోని పెనిమిళ్ల, వెల్టూరు ఉన్నత పాఠశాలలో శనివారం ప్యానెల్ తనిఖీలను నిర్వహించినట్లు అచ్చంపేట డివిజన్ ప్యానెల్ టీం సభ్యులు అచ్చంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గజిటెడ్ హెచ్ఎం జటప్రోల్ శ్రీనివాస్‌రెడ్డి,నడింపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ హెచ్ఎం అర్జునయ్య, ఐనోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్యానెల్ తనిఖీలో భాగంగా ఆయా పాఠశాలల్లో వార్షిక క్యాలెండర్ ప్రకారం సకాలంలో సిలబస్ పూర్తయిందా లేదా తనిఖీ చేశారు. ఆయా తరగతిలో బోధించే ఉపాధ్యాయుల బోధనా, బోధన కృత్యాలు, అభ్యసన సామాగ్రిలను పరిశీలించారు. వార్షిక పరీక్ష టైం టేబుల్ ప్రకారం ఎఫ్ ఎ1, ఎఫ్ఎ2, ఎస్ఎ1 తదితర పరీక్షల నిర్వహణ ప్రశ్నా పత్రాల పరిశీలన మార్కుల నమోదు, గ్రేడింగ్ తదితర రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెనిమిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్, వెల్టూరు హెచ్ఎం రవిశేఖర్, ప్యానెల్ తనిఖీ ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**మల్దకల్,డిసెంబరు 17 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాతృమూర్తి బండ్ల రేవతమ్మ, ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి స్వామివారిని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వారికి దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, అర్చకులు మధుసూధనాచారి స్వాగతం పలికారు. అనంతరం వారిని శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు.

## సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని సుభాష్‌నగర్‌కాలనీ లోని గచ్చు బావి నుంచి నాగర్‌కర్నూల్ రోడ్డు వరకు ఏర్పాటు చేస్తున్న సెంటర్ లైటింగ్ పనులను శనివారం మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎల్ఈడీ లైట్లతో ఎంతో అందంగా అలకరించారు. ప్రజల సౌకర్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోరటి శ్రీనివాస్, రాంరెడ్డి, కనుక సత్యనారాయణ, శేఖర్, సాధిక్, గణేష్, కుమార్, సతేందర్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ శివకృష్ణ, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ఎంసెట్‌పై ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ మద్దిలేటి

**వనపర్తి టౌన్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఎంసెట్ పై కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటి అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలోని ఎంపీటీసీ, బైపీసీ, ఒకేషనల్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎంసెట్ పై అవగాహన కల్పించారు.విద్యార్థులందరికి ఎంసెట్‌గురించి అధ్యాపకులచే 1/01/2023 నుండి ఎంసెట్ శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వబతాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపల్ మద్దిలేటి సూచించారు. ఒకేషనల్ చదువుతున్న విద్యార్థులు ఓజేటీ లో ఉన్నారు. వారిని శనివారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాకీర్‌హుస్సేన్, కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటి సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులతో ఇంటర్మీడియట్ విద్యాధికారి మంచి మంచి ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని సూచించారు. మీ కళాశాలలో మీరు ఓజేటీ ని సద్వినియోగం చేసుకోవాలని దాని వలన మీకు మీరు చదువుకున్న కోర్సు పై అవగాహన కలిగి ఇంటర్ పూర్తి అయిన తరువాత పై చదువులకు వెళ్లినప్పుడు గాని లేదా అప్రెన్‌షిప్ వెళ్లినప్పుడు గానీ లేదా మీరు ప్రభుత్వంచే లోన్ తీసుకోని సొంతంగా మీరు మీ కాళ్లపై నిలబడడానికి ఉపయోగపడుతుందని విద్యార్థులకు ఆయన సూచించారు.

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి పటం పూజ



**గద్వాల టౌన్,డిసెంబరు 17 ప్రభాతవార్త:**గద్వాల జిల్లా కేంద్రంలోని వేద నగర్‌లో కౌన్సిలర్ లక్ష్మి కుమారుడు అయ్యప్ప దీక్ష మాలధారణ ధరించిన సందర్భంగా వారి గృహంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి పటం పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని అయ్య ప్పస్వామి వారికి ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, అయ్యప్పస్వాములు, గోవింద స్వాము లు, భక్తులు పాల్గొన్నారు.

## ఉలిగేపల్లి వీరయ్య ఆకస్మిక మృతి



**గద్వాల టౌన్,డిసెంబరు 17 ప్రభాతవార్త :** గద్వాల మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, గద్వాల మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ మెంబర్ ఉలిగేపల్లి వీరయ్య అకస్మాత్తుగా మృతి చెందారు. వీరయ్య పార్థీవ దేహాన్ని గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభా కర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బల్గెర నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జమాల్, గద్వాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులురాజేంద్ర,మైనార్టీ నాయకులు బంగ్లా శాషా, బీసన్నలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు రాజాపూర్ విద్యార్థి ఎంపిక



**రాజాపూర్,డిసెంబరు 17 ప్రభాతవార్త:** ఈనెల 20 నుంచి 23 వరకు గుజరాత్ రాష్ట్రంలో గాంధీ నగర్ లో జరిగే సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు జడ్పీ హెచ్ఎస్,రాజాపూర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శివప్రకాష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఆనంద్‌కుమార్, పిడి వడన్న ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**గద్వాల టౌన్,డిసెంబరు 17 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని గొర్లఖాన్‌దొడ్డికి చెందిన లబ్దిదారుడు జైనాబే భర్త ఖజానా చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి కింద రూ. 16 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమామ్‌సాబ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిమ్మప్ప, వెంకటన్నగౌడ్, తిమ్మప్ప, నారాయణ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## 19న విద్యుత్‌లో అంతరాయం

**వనపర్తి టౌన్,డిసెంబర్17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా విద్యుత్ వినియోగదారుల అందరికి విజ్ఞప్తి ఏమనగా సోమవారం 19వ తేదీన వనపర్తి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో నియంత్రణ గది ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 6గంటల వరకు అందుబాటులో ఉంటుంది. కావున వనపర్తి జిల్లాలోని వ్యవసాయ నియంత్రికల సమస్య (అగ్రికల్చర్ ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినచో విద్యుత్ వ్యవసాయ వినియోగదారులు సెల్:7382605903 కు సమాచారం అందించాలని విద్యుత్ జిల్లా అధికారి పీ.వి నాగేంద్రకుమార్, డివిజనల్ ఇంజనీర్ ఎం.నరేంద్ర కుమాం, డివిజనల్ ఇంజనీర్ ఎం.నరేంద్ర కుమార్ తెలిపారు.

## మల్దకల్ సీనియర్ అసిస్టెంట్‌గా టి.అశోక్‌కుమార్



**మల్దకల్,డిసెంబరు 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం నూతన సీనియర్ అసిస్టెంట్‌గా అశోక్‌కుమార్ నియమితులయ్యారు. ఈయన వడ్డేపల్లి మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై మల్దకల్‌కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీనియర్ అసిస్టెంట్ ఉదయ్‌కిరణ్ కెటిదొడ్డి మండలానికి బదిలీపై వెళ్లారు. శనివారం తహసిల్దార్ హరికృష్ణకు బదిలీ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఉప తహసిల్దార్ మదన్‌మోహన్‌గౌడ్, ఆర్ఐలు రామకృష్ణ,నాగిరెడ్డి,సిబ్బంది మధు, సుబ్రహ్మణ్యంగౌడ్, సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

### ■జిల్లా సీఎంఓ బి.వెంకటయ్య



సమావేశంలో మాట్లాడుతున్న సీఎంఓ వెంకటయ్య

**కల్వకుర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని యూపీఎస్ లింగసానిపల్లి పాఠశాలను నాగర్‌కర్నూల్ జిల్లా సీఎంఓ వెంకటయ్య సందర్శించారు. పాఠశాలలో చేపడుతున్న మన ఊరు – మనబడి పనులను సీఎంఓ పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి కోసం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ నిర్వహణను పరిశీలించి తగిన సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య ఇంగ్లీష్ మీడియంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో వసతులు కల్పించి మన ఊరు–మన బడి కార్యక్రమంలో మన పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. మన పాఠశాల ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందని, ఇక్కడ ఎంఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యాబోధన, బోధన అభ్యసన పరికరాల ద్వారా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు తెలిపారు. అందుకు తల్లిదండ్రులు కూడా సహకరిస్తే అది 100 శాతం అమలవుతోందని తెలియజేశారు. బాలసభ నిర్వహణ గురించి తెలియజేస్తూ బాలసభ విద్యార్థులకు చాలా ముఖ్యమైన వేదిక, విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికి తీసే ఒక మంచి కార్యక్రమం విద్యార్థి తన ఆట మాట పాట ద్వారా ప్రతి ఒక్కరిని అలరించాలని,అలా తమలోని ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగయ్య, ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎస్ఎమ్‌సీ కమిటీ చైర్మన్ బాల్‌నాగయ్య, ఎస్ఎమ్‌సీ కమిటీ మాజీ చైర్మన్‌లు రాములు, పరుశరాములు,ఉపాధ్యాయులుమహేశ్వరి,వెంకటేష్, మహేశ్వరం, నెహ్రుప్రసాద్, నయీమొద్దీన్, తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మిషన్ భగీరథ కార్మికుల సమస్యల సమ్మెలో సంఘీభావం తెలుపుతున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ కార్మికుల శ్రమను దోచుకుంటున్న మెగా కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులను నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వకుండా మెగా కంపెనీ నిలువు దోపిడికి గురి చేస్తుందని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నేరవేర్చాలని తలపెట్టిన దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎవ్వరు అధైర్యపడవద్దని, మీ తరుపున కొట్లడానికి మేము సిద్ధంగా ఉన్నామని, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మీ పక్షాన పోరాడుతుందన్నారు.మిషన్ భగీరథకార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఆందోళన తీవ్ర చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి తాలూకా అధ్య క్షులు పుట్ట శేఖర్,తర్నికల్ సర్పంచ్‌పాండుగౌడ్, కార్మికులు తదితరులు ఉన్నారు.

## శ్రీరంగానాయక స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు



శ్రీగోదా దేవి అమ్మవారికి కుంకుమార్చన, శ్రీవారికి తులసి అర్చన నిర్వహిస్తున్న అర్చకులు

**శ్రీరంగాపురం,డిసెంబర్17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీరంగనాయక స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీమద్ ఉత్తర రంగనాథ స్వామి వారికి ధనుర్మాసం సందర్భంగా రెండవ రోజు స్వామి అమ్మవారిలకు విశేషమైన పూజలు భక్తుల గోత్రానామా అర్చనలు తిరుప్పవై సేవా కాలం మొదలైనటువంటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తేది 14/12/2022 నుంచి 14/01/2023 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తమని అర్చకులు తెలిపారు. కావున వచ్చే నెల 14వ తేదీన గోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణోత్సవం జరుగుతుంది. అదే విధంగా పగల్ పత్తు ఉత్సవం, రాపత్తు, ఉత్సవం ఇక్కడ విశేషం జరుగును. 15రోజుల పాటు పగల్ పత్తు, రాపత్తు ఉత్సవాలు జరుగును. 01/01/2023న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించడం జరుగుతుంది అప్పటి నుండి 11/01/2023 వరకు అధ్యయన ఉత్సవాలు జరుగును కావున భక్తులందరు స్వామిని దర్శించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలి

### బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్



మాట్లాడుతున్న బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు

**వనపర్తి టౌన్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని ఇండ్లులేని నిరుపేదలకు గత సంవత్సరం రెండు పడక గదుల ఇళ్లు పథకంలో ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేసిన సందర్భంగా లో లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు. తక్కువ సమయంలో ఆఖరు తేదీ ఉండటం వలన అర్హులైన లబ్దిదారులకు అందరికి దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోయిందని అన్నారు. కొంతమంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని వలస వెళ్లిన లబ్దిదారులు డిగితే చివరి తేదీ అయిపోయిందని అంటూనే, వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నేటికీ ప్రతి రోజు రహస్యంగా తమ కార్యకర్తలకు మాత్రం బీఆర్ఎస్ నాయకుల వత్తిడితో అధికారులు అనుమతిని ఇస్తూ లిస్టులో చేరుస్తున్నారని అన్నారు. ఇది అన్యాయం, పక్షపాతం అని బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ఖండించారు. ఇలాంటి నిబంధనలకు వ్యతిరేకమైన ధోరణి కొనసాగితే నిజమైనలబ్దిదారులతో వేలాదిగాజిల్లా కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి, మండల కన్వీనర్ కాటిక కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సినీ హీరో తిరువీర్‌ను సన్మానించిన మంత్రి



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వాసి సిని హీరో తిరువీర్‌ను సన్మానిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి క్రైమ్,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సినీ హీరో తిరువీర్ (మసూద మూవీ ఫేం) ను శనివారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శాలువా కప్పి అభినందించారు. హీరోగా సక్సెస్ అందుకున్న తిరువీర్‌ది మన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. జిల్లా వాసులు సినిమా రంగంలో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మన ఉమ్మడి పాలమూరు ప్రస్తుతం చాలా అభివృద్ధి చెందిందని చాలా వనరులు అందుబాటులో ఉన్నాయని ఇంకా మరెన్నో సినిమా షూటింగ్స్‌కి ఇక్కడి ప్రదేశం చాలా అనుకూలంగా ఉందని ఏ స్టార్ ఈజ్ బార్న్ సినిమా కూడా మొత్తం ఉమ్మడి జిల్లాలో షూటింగ్ చేసుకున్నందుకు డైరెక్టర్ విజేని కూడా అభినందించారు. వనపర్తి భవిష్యత్తులో సినిమా షూటింగ్స్‌కి హబ్ గా కూడా మారనుందనిమంత్రి అన్నారు.ఎంతో మంది కళాకారులకు చేయూత నిస్తుందని అన్నారు. మసూత మూవీ హీరో ఉమ్మడి మహబూబ్‌నగర్ లోని షాద్‌నగర్ దేవుని మామిడిపల్లి లో జన్మించారు. మల్లీరావా, ఏజెంట్ సాయిశ్రీనివాస్ ఆత్రేయ, టక్ జగదీష్, జర్జిరెడ్డి, సినిమాలో నటించాడు.

## వేరుశనగ పంట సస్యరక్షణ చర్యలపై అవగాహన



వేరుశనగ పంటకు ఆశించిన పొగాకు లద్దె పురుగు ఉధృతిని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారిణి సునిత

**ఉప్పునుంతల,డిసెంబరు 17 ప్రభాతవార్త:** యాసంగిలో సాగు చేసిన వేరుశనగ పంట సస్యరక్షణ చర్యలపై రైతులకు మండల వ్యవసాయాధికారిణి సునిత అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని మర్రిపల్లి, రాయిచేడు గ్రామాల్లో సాగు చేసుకున్న వేరుశనగ పంటను పరిశీలించారు. మండలంలో ఇప్పటివరకు 8522 ఎకరాలు సాగు చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. వేరుశనగ పంటలో మొదట కుళ్లు, ఆకుముడత తెగుళ్లు, పొగాకు లద్దె పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచనలు, సలహాలు అందించారు. అదేవిధంగా వేరుశనగ సాగు చేసుకున్న ప్రతిరైతు జిప్సం ఎకరాకు 200ల కేజీల జిప్సం వాడాలని సూచించారు. ఏఈఓతో పాటు రైతులు అలివేల,తోళ్ల లింగమయ్యలు ఉన్నారు. అదేవిధంగా మండలంలో 50 శాతం మంది ఇకెవైసి చేయించుకున్నారని ఈనెల 20 వరకు ప్రతిరైతు ఇకెవైసి చేయించుకోవాలని ఏఓ సునిత సూచించారు.

## రైతులందరూ పీఎం కిసాన్ ఈకెవైసి చేయించుకోవాలి



పీఎం కిసాన్‌కు ఈకెవైసిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ నాగార్జునరెడ్డి

**లింగాల,డిసెంబరు 17 ప్రభాతవార్త :** పీఎం కిసాన్ ఈకెవైసి ఆధార్‌కార్డు అనుసంధానం చేయించుకుని రైతులు తప్పనిసరిగా ఈకెవైసి అనుసంధానం చేయించుకోవాలని ఏఓ నాగార్జునరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని పీఎం కిసాన్‌కు ఈకెవైసి అనుసంధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలోని 1920 మంది రైతులు ఈకెవైసి చేయించుకోలేదని తెలిపారు. ఈకెవైసి చేయించుకోని రైతులు సమీపంలోని మీసేవ కేంద్రాలలో లేదా ఆధార్ కేంద్రాలలో పీఎం కిసాన్‌కు ఈకెవైసి చేయించుకోవాలని సూచించారు.ఈనెల 20 వరకుగడువు ఉందని తెలిపారు. కార్య క్రమంలో ఏఈఓ ప్రతిమ రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ఏబీవీపీ నాయకులు

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఘణపూర్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం నాయాబ్ తహసిల్దార్ పరమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ మండల పరిధిలోని సుమారు ప్రతి సంవత్సరం 1000నుండి 1500మంది విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసించి అనంతరం డిగ్రీ చదవాలంటే 40, 50కీమీ ప్రయాణం చేసి చదువు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. డిగ్రీ విద్యార్థులు చదువు ఒక వైపు బస్సుల కోసం నిరీక్షణ మరోవైపు అంటూ మధ్యలోనే చదువును నిలిపివేస్తూఉన్నత విద్యకు విద్యార్థులుదూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటర్ చదివి విద్యార్థులను కూలీ పనులకు పంపిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. గతంలో 2016-17 విద్య సంవత్సరంలో డిగ్రీ కళాశాల మంజూరు కాగా మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి లేదని కారణం చెబుతూ నాగర్‌కర్నూల్‌కి బదిలీ చేశారని ఆరోపించారు.తెలంగాణ ప్రభుత్వంలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ భూమిని అదికారులు ప్రజాప్రతినిధులుఅధికారులు డిగ్రీ కళాశాల రాకుండా నిలుపుదల చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్క స్థలాన్ని కూరగాయల మార్కెట్ యార్డ్‌గా చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలను ఒకేచోట నిర్మిస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని ఆకాంక్షించారు. విద్యా సంస్థలను నిర్లక్ష్యంగా ఏర్పాటు చేయకుండా నిలిపివేస్తే మండల విద్యలో వెనుకబడి పోతుందని తెలిపారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తరుపున పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు.రాబోయే రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఉద్యమం ఉధృతం చేసి తహసిల్దార్ కార్యాలయం కలెక్టర్ కార్యాలయాలను ముట్టడికి వెనుకడుగు వేయబోమని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శిఆనంద్,శివ, శంకర్,రమేష్, రాము పాల్గొన్నారు.

## నూతన బ్రిడ్జి నిర్మాణానికి సర్వే



నూతన బ్రిడ్జి నిర్మాణానికి సర్వే చేపడుతున్న దృశ్యం

**వెల్దండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రం నుంచి చారకొండ వెల్లే రహదారిపై గల భైరాపూర్ గ్రామ సమీపంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాజ్‌వే కొట్టుకొనిపోవడంతో ప్రయాణీకులు, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్పంచ్ దార్లకుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని తాత్కాలిక బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రయాణీకుల ఇక్కట్లును తొలగించారు. పూర్తి స్థాయిలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కోరగా సంబంధిత మంత్రికి రూ.9కోట్లతో ప్రతిపాదనలను అధికారులు పంపించారు.శనివారం ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార్లకుమార్‌తో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** వెల్దండ మండలం కుందారం తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కు నాయక్ తల్లి మృతి చెందారు. బిక్కు నాయక్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోతిలాల్‌నాయక్, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్,కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్ గౌడ్‌లు పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయంఅందించారు.కార్యక్రమంలో నాయకులు సత్తయ్య గౌడ్, గన్యనాయక్,మల్లయ్య,లోక్యనాయక్,గోపాల్‌నాయక్, మహేష్, నాగేశ్వర్, గోపాల్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## నేడు పట్టణానికి ఎమ్మెల్యే రాక

**కొత్తకోట,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం విచ్చేయుచున్నట్లు మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ తెలిపారు. పట్టణంలోని ఎంబీ చర్చితో మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొననున్నారని ఆయన తెలిపారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి



అనుమానాస్పదంగా మృతి చెందిన జంగాల పద్మ (ఫైల్)

**కొత్తకోట,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పాలెం గ్రామ సమీపంలో పెద్ద బ్రిడ్జి క్రింద జంగాల పద్మ (32) అనే మహిళ అనుమానస్పదంగా మృతి చందినట్లు ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలి పిన వివరాల ప్రకారం అడ్డాకుల గ్రామానికి చెందిన జంగాల జహంగీర్ భార్య పద్మ తన తల్లి గారి ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి బయలు దేరి వచ్చింది. ఉదయం వరకు ఇంటికి రాలేదు. శనివారం 11:30గంటలకు ఫోన్‌లో వాట్సప్ ద్వారా వారికి తెలిసిన వారి నుండి సమాచారం అందడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించారు. మహిళకు ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు బంగారు పథకం



గవర్నర్ తమిళసై చేతుల మీదుగా అవార్డు అందుకున్న జెఎం మిసేక్

**కొత్తకోట,డిసెంబర్ 17 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణానికి చెందిన జెఎం మిసేక జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిగా ఉత్తమ సేవలకు గుర్తించి హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ వద్ద గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేయ డం జరిగిందని, అందుకు గాను పతకాన్ని అందించినట్లు తెలిపారు. అలాగే రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు అజయ్ మిశ్ర, సీఈఓ మధన్‌మోహన్ రావు, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు కుతుబుద్దీన్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఇంటిదగ్గర చదివే విధంగా శ్రద్ధ తీసుకోవాలి



ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**గండీడ్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్లోనే కాకుండా ఇంటి దగ్గరికి వెళ్లాక పిల్లలు చదువుకునే విధంగా శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు రాంగోపాల్ నాయక్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల తల్లి దండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో టీచర్లు బోధించే బోధనతో పాటు అదనంగా పిల్లలు స్కూల్ దగ్గర చదువుకున్న విధంగా ఇంటి దగ్గర కూడా చదువుకోవాలని దీని గురించి తల్లిదండ్రులు కూడా చొరవ తీసుకోవాలని తెలిపారు. టీచర్లు మాత్రమే చదివించాలని భావన ఉండకుండా ఇంటిదగ్గర కూడా చదివించాలని అలాగే గురువులు పెద్దల పట్ల గౌరవంగా ఉండే విధంగా నేర్పాలన్నారు. పాఠశాల అభివృద్ధి అందరం కలిసికట్టుగా చొరవ తీసుకుందామని పాఠశాలలో జరుపుకునే ప్రతి కార్యక్రమంలో గ్రామస్తుల సహకారం తప్పకుండా అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్‌గోపాల్ నాయక్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, సర్పంచ్ పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ జిలకర పద్మమ్మ, వెంకటయ్య, ఉపాధ్యాయులు, వెంకట్‌శర్మ, హీరాలాల్ రాథోడ్, నరేష్, రాములు, కృష్ణయ్య, అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని జగన్ నాయక్ ప్రమాణ స్వీకారం

**రాజాపూర్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** ఉమ్మడి బాలానగర్ మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రజని జగన్ నాయక్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే సి. లక్ష్మా రెడ్డి విచ్చేస్తున్నట్లు రజిని జగన్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ సోమవారం ఉదయం తనతో పాటు వైస్ చైర్మన్, మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ ప్రజా ప్రతినిదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రజని జగన్ నాయక్ కోరారు.



ప్రమాణ స్వీకారం చేయనున్న రజని జగన్ నాయక్

## మాచారం గ్రామంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**రాజాపూర్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** జడ్చర్ల మండలం మాచారం గ్రామ పరిధిలో శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామంలోని మ్యాదరి మాసయ్య, పానుగంటి గోపాల్, దొడ్ల నర్సింహులు, కుమ్మరి నర్సింహులుతో సహా 20 మంది కాంగ్రెస్ నాయకులు మాచారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఇతర పార్టీలో ఉన్న నాయకులు, యువత బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రాజాపూర్‌లో నూతన ఎస్సైని సన్మానించిన ఖాజాపూర్ టిఆర్ఎస్ నాయకులు



**రాజాపూర్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకట్‌రెడ్డి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను సన్మానించి టిఆర్ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్తఫా, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టు తప్పితే ప్రాణాలు గాల్లో..

**గండీడ్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** గండీడ్ మండలం కేంద్రంలోని చిన్నవారు, సాలార్‌నగర్, పెద్దవార్వాల్ గ్రామ విద్యార్థులు గండీడ్ మండలం కళాశాలకు వెళ్తున్న దృశ్యం. బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలలో వెళ్తున్నా మినిమం ఒక్క వాహనానికి 45 మంది ప్రయాణిస్తున్న ఇలాంటి ప్రమాదకరమైన విషయాన్ని రెండు మూడుసార్లు గ్రామ సర్పంచ్‌లకు తెలియజేయడం జరిగింది. ఇంతవరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలకు రోజు రూ. 60 చొప్పున చెల్లించి కళాశాలకు వెళ్లిరావడం జరుగుతుంది. కుటుంబ స్థోమత లేకపోవడంతో తల్లిదండ్రులు రోజు కూలీకి వెళ్లి పిల్లలకుచార్జీలు చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా బస్సు సౌకర్యంకల్పించాలని కోరుతున్నారు.



ప్రమాదకరంగా విద్యార్థుల ప్రయాణం

# పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలలి : నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్

**ఖిల్లాఘణపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, యాజమాన్య కమిటీ సమావేశానికి శనివారం జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు, క్రమశిక్షణను అలవాటు చేయాలని డీఈఓ రవీందర్ ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ముందే విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతన పాఠశాల



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈఓ రవీందర్




విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న విద్యాధికారి రవీందర్

భవన నిర్మాణం గురించి విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడి సలహాలు, సూచనలు స్వీకరించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందేలా నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు 3ఆర్ లో భాగంగా చదవడం, రాయడం నేర్పాలని అన్నారు. విద్యార్థులకుబోధన చేసే సమయంలో టీఎల్ఎమ్ మెటీరియల్ ఉపయోగించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను సకాలంఓ పాఠశాలకు పంపించి విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. గ్రామంలో విద్యాభృద్ధికి తమ వంతు సాయంగా విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. నాణ్యతావంతమైన విద్యా ప్రమాణాలు పెఉంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలోమండల విద్యాధికారి ఉషారాణి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం అజీమ్ పాష, సర్పంచ్ రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. నాగమణి, పాఠశాల ఉపాధ్యాయులు ఐ. పావని, ఆర్. స్రవంతి, బి. శ్రీలత, అఖిల్, ఎన్. మంగమ్మ, సీఆర్పీ రాములు, పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మెలిగేవారికి..

# పోలీస్ సహకారం ఎల్లప్పుడు ఉంటుంది

- గద్వాల జిల్లా ఎస్పీ జె.రంజన్‌రతన్‌కుమార్
- హిస్టరీ షీట్‌మేళా నిర్వహించిన జిల్లా ఎస్పీ
- సత్ప్రవర్తనతో మెలుగుతున్న 61 మందిపై హిస్టరీ షీట్ క్లోజ్
- మిగతా వారిపై పూర్తి వివరాలు తెలియజేయాలని సిఐలు, ఎస్సైలకు ఆదేశాలు జారీ

**గద్వాల టౌన్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** జిల్లాలో సత్ప్రవర్తనతో మెలిగే రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉటుందని, అలాగే మళ్లీ నేరాలకు పాల్పడే రౌడీ షీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని, జిల్లా ఎస్పీ జె. రంజన్‌రతన్‌కుమార్ అన్నారు. శనివారం పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లాలో గతంలో పలు నేరాలకు పాల్పడిన కేసులలో ఉన్న రౌడీషీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ అయిన వారికి జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ హిస్టరీ షీట్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రౌడీషీటర్లు చేసిన నేరాలపై కేసు వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు ఇకముందు చట్ట వ్యతిరేక సంఘటనలకు పాల్పడితే పిడి యాక్ట్ కేసులను పెడతామని హెచ్చరించారు. ప్రతిఒక్క రౌడీషీటర్ వారి వివరాలు, కుటుంబాల వివరాలు, వారి స్నేహితుల వివరాలు, చేసిన నేరాల వివరాలు, వారు చేసిన చివరి నేరం, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రౌడీషీటర్లుగా నమోదైన వారు చట్టాన్ని చేతిలోకి తీసుకుని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా కొనసాగుతుందని భూకబ్జాలు, సెటిల్మెంట్‌లలో తలదూర్చిన, అల్లర్లకు పాల్పడిన, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన, చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పరిధిలో ఇప్పటివరకు 265 మంది రౌడీషీటర్లపై, 505 మంది సస్పెక్ట్‌లపై హిస్టరీ షీట్స్ మెయింటెనెన్స్ చేస్తున్నామన్నారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగంకలిగేలాగా ప్రవర్తించకూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడేది లేదని, గొడవలు, అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టరిత్యా కఠినచర్యలు తీసుకోబడునని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. సాధారణ ప్రజల లాగారౌడీషీటర్లపై వారి కదలికలపై, కార్యకలాపాకు పూర్తి స్వేచ్ఛ ఉండదని, చట్ట ప్రకరంగా వారి కదలికలపై కొన్ని పరిమితులు ఉంటాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తీవ్ర తరమైన నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం నెలకొల్పి, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. సివిల్ పంచాయతీలలో, భూ పంచాయతీల విషయాలలో కలుగజేసుకుని బెదిరింపులకు పాల్పడడాలు, ఎక్కడైనా నేరాలకు పాల్పడిన, మహిళలపై వేదింపులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అలాంటి వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని తెలి పారు. సత్ప్రవర్తన, వివిధ కారణాలలో 61 మందిపై ఉన్న హిస్టరీ షీట్స్ క్లోజ్ శనివారం నిర్వహించిన హిస్టరీ షీట్ మేళాలో చాలా ఏళ్ల క్రితం రౌడీషీట్స్, సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ అయి వారి ప్రవర్తన, వ్యవహార శైలి గమనించిన అనంతరం ఎవరి పని వారు చేసుకుంటూ ప్రశాంతంగా బతుకుతున్నందున వారికి ఉన్న అనారోగ్య కారణాల దృష్ట్యా 61 మందిపై హిస్టరీ షీట్స్‌ను క్లోజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఇంకా కొంతమందిపై పూర్తి వివరాలు తెలుసుకోవాల్సిందిగా ఆయా ఎస్సైలకు, సిఐలను జిల్లా ఎస్పీ ఆదేశించారు. హిస్టరీ షీట్‌లు క్లోజ్ అయిన వారు ఎవరి పనివారు, ఎవరి వ్యాపారాలు వారు, ఎవరి వృత్తి వారు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని, ముందు ముందు వీరిపై కూడా పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందని ప్రశాంతంగా బతకాలని, అలాంటి వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భవిష్యత్తులో కూడా ఎలాంటి గొడవలకు వెళ్లకుండా సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సిఐలు చంద్రశేఖర్, సూర్యనాయక్, శివశంకర్, డిసిఆర్బీ, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్‌లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, డిసిఆర్బీ, ఐటి సిబ్బంది పాల్గొన్నారు.





హిస్టరీ షీట్‌మేళా నిర్వహిస్తున్న ఎస్పీ, పోలీస్ సిబ్బంది

## ఎంసెట్‌పై ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అవగాహన

**వనపర్తి టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఎంసెట్ పై కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటి అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలోని ఎంపీటీసీ, బైపీసీ, ఒకేషనల్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎంసెట్ పై అవగా హన కల్పించారు. విద్యార్థులందరికి ఎంసెట్‌గురించి అధ్యాపకులచే 1/01/2023 నుండి ఎంసెట్ శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వబతాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపల్ మద్దిలేటి సూచించారు. ఒకేషనల్ చదువుతున్న విద్యార్థులు ఓజేటీ లో ఉన్నారు. వారిని శనివారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాకీర్‌హుస్సేన్, కళాశాల ప్రిన్సిపల్ మద్ది లేటి సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులతో ఇంటర్మీడియట్ విద్యాధికారి మంచి మంచి ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని సూచించారు. మీ కళాశాలలో మీరు ఓజేటీ ని సద్వినియోగం చేసుకోవాలని దాని వలన మీకు మీరు చదు వుకున్న కోర్సు పై అవగాహన కలిగి ఇంటర్ పూర్తి అయిన తరువాత పై చదు వులకు వెళ్లినప్పుడు గాని లేదా అప్రెన్‌షిప్ వెళ్లినప్పుడు గానీ లేదా మీరు ప్రభు త్వంచే లోన్ తీసుకోని సొంతంగా మీరు మీ కాళ్లపై నిలబడడానికి ఉపయో గపడుతుందని విద్యార్థులకు ఆయన సూచించారు.

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి పటం పూజ

**గద్వాల టౌన్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని వేద నగర్‌లో కౌన్సిలర్ లక్ష్మి కుమారుడు అయ్యప్ప దీక్ష మాలధారణ ధరించిన సందర్భంగా వారి గృ హంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి పటం పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీ మణి బండ్ల జ్యోతి పాల్గొని అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజ నిర్వ హించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయ కులు, అయ్యప్పస్వాములు, గోవింద స్వాము లు, భక్తులు పాల్గొన్నారు.

## ఉలిగేపల్లి వీరయ్య ఆకస్మిక మృతి

**గద్వాల టౌన్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** గద్వాల మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, గద్వాల మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ మెంబర్ ఉలిగేపల్లి వీరయ్య అకస్మాత్తుగా మృతి చెందారు. వీరయ్య పార్థివ దేహాన్ని గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభా కర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బల్గెర నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జమాల్, గద్వాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులురాజేంద్ర, మైనార్టీ నాయకులు బంగ్లా శాషా, బీసన్నలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు రాజాపూర్ విద్యార్థి ఎంపిక

**రాజాపూర్, డిసెంబరు 17 ప్రభాతవార్త:** ఈనెల 20 నుంచి 23 వరకు గుజరాత్ రాష్ట్రంలో గాంధీ నగర్ లో జరిగే సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు జడ్పీ హెచ్ఎస్, రాజాపూర్ పాఠశాలలో 9వ తరగతి చదు వుతున్న శివప్రకాష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం. ఆనంద్‌కుమార్, పిడి వడన్న ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# లారీని ఢీకొన్న కారు

**◆ నలుగురికి తీవ్ర గాయాలు**

**రాజాపూర్, డిసెంబరు 17 ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై అతివేగంగా వెళ్తున్న ఓ కారు ముందుగా వెళ్తున్న ఓ లారీని ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో జిల్లా ఆసుపత్రికి తరలించిన ఘటన శనివారం తెల్లవారుజామున జడ్చర్ల మండలం గొల్లపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గొల్లపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఐదున్నర గంటల ప్రాంతంలో హైద్రాబాద్ వైపు నుండి కర్నూలు వైపు వెళ్తున్న ఓ లారీని అతివేగంగా వెళ్తున్న ఓకారు వెనకనుండి బలంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడ్డ వారంతా రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం వెల్జర్ల గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. కాగా జాతీయ రహదారిపై అతివేగం దానికి తోడు నిద్రమత్తే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని భావిస్తున్నారు పోలీసులు. మరోవైపు జాతీయ రహదారిపై ప్రమాదం చోటు చేసుకోవడంతో సుమారు గంటకు పైగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



క్షతగాత్రులను అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం తరలిస్తున్న దృశ్యం



గాయపడ్డ వ్యక్తి